## వస్త్ర పరిశ్రమ

→ వస్త్ర పరిశ్రమకు ప్రధాన ఆధారం ప్రత్తి. ప్రత్తి ద్వారా నూలు దారం తీయడం జరుగుతుంది.వీటి ద్వారా వస్త్రాలను ఉత్పత్తి చేస్తారు. సాంప్రదాయక పద్ధతుల ద్వారా అయితే నూలుని వడికించి చేతి మగ్గాల ద్వారా వస్త్రాన్ని నేసేవారు లేదా తయారు చేసేవారు. కానీ, ఆధునిక పరిజ్ఞానాన్ని సహాయంతో వస్త్రాలను మిల్లులతో తయారు చేయడం ప్రస్తుతం కొనసాగుతున్న ప్రక్రియ.

→ రాయలసీమ ప్రాంతాలలో ఎక్కువ కాటన్ మిల్లులు కేంద్రీకృతమైన ఉన్నాయి. దీనికి కారణం ఈ ప్రాంతం నల్లరేగడి భూమికి చెంది ప్రత్తి పంటకు అనుకూలంగా ఉండడమే.

→ మన రాష్ట్రంలో చిత్తూరు ( రాయలసీమ) జిల్లాలో కలవు.

→ మన రాష్ట్రంలో మొదటి నూలు కర్మాగారం తూర్పు గోదావరి జిల్లాలోని మందలపాక అనే ఊరిలో 1915-18 మధ్య కాలంలో ప్రారంభించారు.

→ రెండవ కర్మాగారాన్ని అనంతపురం జిల్లాలోని రాయదుర్గంలో 1920 లో ప్రారంభించారు.

→ దేశంలో మొట్టమొదటి అప్పారల్ పార్క్ ను తమిళనాడు లోని తిరుపూర్ లో ఏర్పాటు చేశారు.

| | | |
|---|---|---|
| **కోస్తా ప్రాంతం** | | |
| హేమంత టెక్స్ టైల్ మిల్స్ | పెదకాకాని (గుంటూరు) | 1950 |
| శ్రీ అక్కమాంబ టెక్స్ టైల్స్ | తణుకు ( పశ్చిమ గోదావరి) | 1956 |
| సర్వారాయ టెక్స్ టైల్స్ | కాకినాడ (తూర్పు గోదావరి) | 1957 |
| చీరాల కో – ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ | చీరాల ( ప్రకాశం) | 1963 |
| విజయా స్పిన్నింగ్ మిల్స్ | విజయవాడ (కృష్ణా) | 1967 |
| అభిరామ్ కాటన్ మిల్స్ | సూళ్ళూరుపేట (నెల్లూరు) | 973 |
| జ్యోతి ప్రకాష్ స్పిన్నింగ్ మిల్స్ ‘ | తడ (నెల్లూరు) | 1982 |
| **రాయలసీమ ప్రాంతం** | | |
| ఆదోని కాటన్ మిల్స్ | ఆదోని ( కర్నూలు) | 1949 |
| రాయలసీమ స్పిన్నింగ్ మిల్స్ | రామ్ నగర్ ( కర్నూలు) | 1950 |
| ఆంధ్ర కో – ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ | గుంతకల్లు ( కడప) | 1956 |
| ఆంధ్ర స్పిన్నింగ్ మిల్స్ | పొద్దుటూరు ( కడప) | 1956 |
| మదనపల్లి స్పిన్నింగ్ మిల్స్ | మదనపల్లి ( చిత్తూరు) | 1966 |

# ఇనుము – ఉక్కు పరిశ్రమ

**విశాఖ ఉక్కు కర్మాగారం**

→ విశాఖ ఉక్కు కర్మాగారం 1971 సంవత్సరంలో ప్రారంభించబడింది. 1982 లో రాష్ట్రీయ ఇస్పాట్ నిగం లిమిటెడ్ వారు ఈ కర్మాగారం నిర్మాణాన్ని ప్రారంభించారు. దీనిని ఆగస్టు 1, 1992 నా జాతికి అంకితం చేశారు. 25 సంవత్సరం సంబరాల్ని (రజతోత్సవాన్ని ) జరుపుతుంది.

→ సముద్ర తీరాన ఏర్పాటు చేయబడ్డ ఏకైక ఉక్కు కర్మాగారం విశాఖ ఉక్కు కర్మాగారం అలాగే, దేశంలో ఇది మొట్టమొదటి అత్యంత అధునాతన సమగ్ర ఉక్కు కర్మాగారం.

→ దక్షిణ భారత దేశంలో సమగ్ర ఉక్కు కర్మాగారాలలో కర్ణాటకలోని విశ్వేశ్వరయ్య ఉక్కు కర్మాగారం తరువాత రెండవ స్థానాన్ని విశాఖ ఉక్కు కర్మాగారం ఆక్రమిస్తుంది.

→ ఉత్పత్తి మరియు సామర్థ్యం పరంగా దేశంలో మొదటి స్థానం టాటా ఐరన్ & స్టీల్ కంపెనీ ఉండగా, రెండవ స్థానం విశాఖ ఉక్కుకి లభిస్తుంది.

→ జార్ఖండ్ రాష్ట్రంలో ఉన్న దామోదర్ బొగ్గు గనుల నుండి మరియు ఆస్ట్రేలియా నుండి నాణ్యమైన బొగ్గును దిగుమతి చేసుకుంటున్నాము. ఇనుప ధాతువుని ఛత్తీస్ఘడ్ రాష్ట్రం నుండి ప్రత్యేక రైలు మార్గం ద్వారా దిగుమతి చ్సుకుంటున్నాము.

→ 2006 లో “మినీ రత్న” హోదా

→ 2003 సంవత్సరంలో ప్రపంచం లోనే అతి తక్కువ ఖర్చుతో ఉక్కుని తయారు చేసే కంపెనీ గా ప్రఖ్యాతి గడించింది.

→ రెండవది ఒరిస్సా రాష్ట్రంలోని గోపాల్ పూర్ ఉక్కు పరిశ్రమ.

→ ప్రైవేట్ రంగంలో మొట్టమొదటి భారీ పరిశ్రమను కడప జిల్లాలో “ బ్రహ్మణి స్టీల్స్” పేరుతో ఏర్పాటు చేస్తున్నారు.

→ చిన్న ఉక్కు పరిశ్రమలలో సుజనా స్టీల్స్ ప్రముఖమైనది. తక్కు ఇనుము ఆధారంగా స్టీల్ ని తయారు చేయు అనేక పరిశ్రమలు ఉన్నాయి.

## పంచదార పరిశ్రమ

→ పంచదార పరిశ్రమ అభివృద్ధికి చెరుకు పంట అభివృద్ధి, అధిక ధ్గుబదులు, నూతన వంగడాలు మూలాధారం.

→ రాష్ట్రంలో చెరకు పంట ఎక్కువగా పశ్చిమ మరియు తూర్పు గోదావరి, కృష్ణా, విశాఖపట్నం జిల్లాలోని డెల్టా భూముల్లో పండుతుంది. అలాగే ఉత్పతి పరంగా, చక్కెర కర్మాగారాల సంఖ్యా పరంగా కోస్తా ఆంధ్ర ప్రాంతం ప్రధమ స్ధానంలో ఉంది. అనగా చెరకు ఎక్కడ ఎక్కువ పండుతుందో అక్కడ చక్కెర కర్మాగారాలు ఎక్కువ కేంద్రీకృతమై ఉంటాయి.

→ భారత దేశం చెరకు పంట విస్తీర్ణం పరంగా ప్రపంచంలో ప్రధమ స్థానం ఆక్రమిస్తుంది. దేశ చెరకు ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ ఆరవ స్ధానంలో ఉంది.

→ పంచదార ఉత్పత్తిలో వివిధ రాష్ట్రాలు వివిధ స్ధానాలలో ఉన్నాయి
మహారాష్ట్ర – మొదటి స్ధానం, ఉత్తరప్రదేశ్ – రెండవ స్ధానం, తమిళనాడు – మూడవ స్ధానం, కర్ణాటక – నాల్గవ స్థానం, ఆంధ్రప్రదేశ్ – ఐదవ స్ధానంలో ఉన్నాయి.

→ రాష్ట్రం మొత్తం మీద చక్కెర కర్మాగారాలు ఎక్కువగా సహకార రంగంలో ఉన్నాయి.

→ రాష్ట్రంలో మొట్టమొదటి చెరుకు మిల్లుని విశాఖపట్నం జిల్లా ఏటికొప్పాక వద్ద ప్రారంభించారు.

→ ప్రస్తుతం రాష్ట్రంలో ఉత్పత్తి పరంగా అతి పెద్ద చక్కెర కర్మాగారం కె.సి.పి షుగర్ ఫ్యాక్టరీ. ఇది ప్రధానంగా కృష్ణా జిల్లాలోని ఉయ్యూరు లో కలదు.

## పొగాకు పరిశ్రమ

→ పొగాకు పరిశ్రమలో సిగిరెట్లు, బీడీలు, చుట్టాలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంది. పొగాకు ఉత్పత్తిలో భారత దేశానికి రెండో స్ధానం ఉంది. ఆంధ్రప్రదేశ్ ను భారతదేశపు "హవానా" అని కూడా పిలుస్తారు.

## సిమెంటు పరిశ్రమ

→ ఆంధ్ర ప్రదేశ్ సున్నపు రాయి, బొగ్గు నిక్షేపాలు అపారంగా ఉండడం వలన సిమెంట్ ఉత్పత్తికి చాలా అనుకూలంగా ఉంటుంది. దేశ సున్నపురాయి నిల్వలలో 33 శాతం నిల్వలు ఆంధ్రప్రదేశ్ లో

ఉన్నాయి. సిమెంట్ గ్రేడ్ సున్నపురాయి మన రాష్ట్రంలో ఎక్కువ లభ్యమవుతుంది. ముఖ్యంగా ఈ రకం రాయి కర్నూలు, కడప, అదిలాబాద్, నల్గొండ జిల్లాలో అధిక శాతంలో దొరుకుతుంది.

→ రాష్ట్రంలో సిమెంటు కర్మాగారాలు వివిధ ప్రాంతాల వారీగా అభివృద్ధి చెందాయి.

**ఆంధ్రా ప్రాంతంలో**

→ 1939 లో కృష్ణా జిల్లాలో తాడేపల్లి వద్ద నిర్మించబడిన అసోసియేటెడ్ సిమెంట్ కర్మాగారం ( ఎసిసి) రాష్ట్రంలో మొట్టమొదటిది.

→ 1940 లో కృష్ణా జిల్లాలోని విజయవాడలో నిర్మించబడిన సిమెంట్ కర్మాగారం రాష్ట్రంలో రెండవది.

→ 1958 లో గుంటూరు జిల్లాలోని మాచర్ల వద్ద కె.సి.పి లిమిటెడ్ సిమెంట్ కర్మాగారం నెలకొల్పబడింది.

**రాయలసీమ ప్రాంతంలో**

→ 1958 లో కర్నూలు జిల్లాలో పాణ్యం సిమెంట్స్, సువర్ణ సిమెంట్స్, కడప జిల్లాలోని ఎర్రగుంట్లలో సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, మొదలగు సిమెంట్ కర్మాగారాలు స్థాపించబడ్డాయి.

→ దేశంలో సిమెంట్ ఉత్పత్తిలో ఛత్తీస్ ఘర్ & మధ్య ప్రదేశ్ ప్రధమ స్థానంలో ఉండగా, ఆంధ్ర ప్రదేశ్ డి రెండవ స్థానం.

→ ఆగస్టు 2007 సంవత్సరం నాటికి రాష్ట్ర సిమెంట్ అసోసియేషన్ వారి నివేదిక ప్రకారం

ఆంధ్రప్రదేశ్ – 26 మెట్రిక్ టన్నులతో మొదటి స్థానం

రాజస్థాన్ - 21 మెట్రిక్ టన్నులతో రెండవ స్థానం